News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :265 | ఖమ్మం | మంగళవారం నవంబర్ 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మృత్యు ప్రయాణం

- ఎదురుగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్
- కంకర మీదపడటంతో 19 మంది దుర్మరణం
- మరో 24 మందికి గాయాలు
- మృతుల్లో 13 మంది మహిళలు
- అతివేగం, అధ్వాన రహదారే కారణం
- చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద దారుణ ఘటన
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని, ముఖ్యమంత్రి
- చనిపోయిన వారికి రూ.7లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం

కాలేజీకి వెళ్లేందుకు విద్యార్థులు.. వ్యాపార పనులకోసం కొందరు.. ఆసుపత్రుల్లో చికిత్సల కోసం ఇంకొందరు.. సెలవులకు స్వగ్రామాలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మరికొందరు.. ఇలా.. బస్సెక్కిన వారి ఆశలను అతివేగంతో వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది.. అనంతరం ఆ వాహనం బస్సుపై వాలిపోవడంతో.. టన్నులకొద్దీ కంకర ప్రయాణికులను మృత్యువై కమ్మేసింది.. ఊపిరి పీల్చుకునే అవకాశమూ ఇవ్వకుండా సజీవ సమాధి చేసింది.. కంకరలో ఇరుక్కుపోయినవారు రక్షించండంటూ చేస్తున్న ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఒక మృతదేహాన్ని బయటకు తీయడానికి గంటన్నర సమయం పట్టడం ప్రమాద తీవ్రతకు నిదర్శనం. మొత్తంగా హైదరాబాద్-బీజాపూర్ రోడ్డులో మీర్జాగూడ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదం 19 మందిని బలితీసుకుంది.

ఎటుచూసినా... హాహాకారాలు, ఆర్తనాదాలు. సాయం చేయాలంటూ కేకలు. మీర్జాగూడలో సోమవారం ఉదయం జరిగిన ప్రమాదం స్థానికులను గగుర్పాటుకు గురిచేసింది. ప్రమాదంతో ప్రయాణికుల్లో కొందరికి ఊపిరితిత్తులు, తల, ఇతర శరీర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరు తల వరకు కంకరలో కూరుకుపోయి నరకం చూశారు. తాండూరుకు చెందిన సలేహా, ఆమె 42 రోజుల వయసున్న చిన్నారి కంకరలో చిక్కుకుపోయి ప్రాణాలు కోల్పోవడం కంటతడి పెట్టించింది.




వివరాలు 2లో..




## రేవంత్ రెడ్డీ, నువ్వెంత..
### మాగంటి సునీతకు మేం అండగా ఉన్నాం



- బోరబండలో కేటీఆర్ రోడ్డు షో
- సునీతకు కేసీఆర్, కేటీఆర్, విష్ణు అండగా ఉన్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ గూండాగిరి చేస్తే అరగంటలో మీ ముందు ఉంటామని హామీ

"హిట్లర్ వంటి పెద్ద పెద్దవారే చరిత్రలో కలిసిపోయారు, ఇక నువ్వెంత రేవంత్ రెడ్డి, నీ బ్రతుకెంత!" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో..

## కృష్ణా ప్రాజెక్టులపై కేసీఆర్ నిర్లక్ష్యం.. నల్లగొండ, పాలమూరుకు తీరని అన్యాయం

- పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ఎస్ఎల్బీసీని పట్టించుకోలే..
- ఎస్ఎల్బీసీ పూర్తి చేసి నల్లగొండకు నీళ్లిస్తం
- గ్రీన్ చానల్ ద్వారా నిధులు విడుదల చేస్తం
- 42 కి.మీ టన్నెల్ ద్వారా ప్రపంచంలో ఎక్కడా లేదు
- గ్రావిటీ ద్వారా నాలుగు వేల క్యూసెక్కులు తరలిస్తం
- తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీళ్లు తీసుకెళ్తం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



## మూడో కంటికి తెలియకుండా పాకిస్తాన్ అణు పరీక్షలు



### బాంబు పేల్చిన ట్రంప్

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాంబు పేల్చారు. పాకిస్తాన్ అణు పరీక్షలను నిర్వహిస్తోందని వెల్లడించారు, ఇది ఎప్పటి కైనా ప్రమాదకరమేనని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో తాము కూడా న్యూక్లియర్ పరీక్షలను తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇది ఊహించ లేదని, పాకిస్తాన్ చర్యలు ఆందోళనకు గురి చేస్తోన్నాయని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

### గడ్డం పెంచుకొని.. టోపీ పెట్టుకున్నందుకు
## నేను తీవ్ర వాదినా..?



- నేను నా మతాన్ని గర్వంగా ఆచరిస్తానన్న ఒవైసీ
- తేజస్వీయాదవ్ పై అసదుద్దీన్ ఒవైసీ ఫైర్
- బీహార్ లో పెరిగిన పొలిటికల్ హీట్

పాట్నా: గడ్డం పెంచుకొని, టోపీ పెట్టుకున్నంత మాత్రాన తనను తీవ్ర వాది అని విమర్శించడం సరికాదని హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ర్యాలీలో అసదుద్దీన్ మాట్లాడారు. తేజస్వీ యాదవ్ తనను తీవ్రవాది అని పిలిచారని తీవ్రంగా విమర్శించారు. కిషన్‌గంజ్‌లో జరిగిన సభలో ఒవైసీ మాట్లాడుతూ, "ఒక ఇంటర్వ్యూలో తేజస్వీ యాదవ్, ఒవైసీతో కూటమి ఎందుకు చేయలేదని అడిగితే, ఆయన 'ఒవైసీ తీవ్రవాది' అని అన్నాడు.
నేను నా మతాన్ని గర్వంగా ఆచరిస్తే అతివాదినవుతానా? గడ్డం పెట్టుకున్నానని,

వివరాలు 2లో..

## పోర్నోగ్రఫీని ఇప్పటికిప్పుడు బ్యాన్ చేయలేం




- నేపాల్‌లో ఏం జరిగిందో చూసినం కదా?
- సోషల్ మీడియాపై నిషేధం విధించినందుకు ప్రభుత్వమే కూలింది: సుప్రీంకోర్టు
- అయితే, పోర్నోగ్రఫీని తాము సపోర్ట్ చేయడంలేదని కామెంట్

ఇంటర్‌నెట్‌లో పోర్నోగ్రఫీని నిషేధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక కామెంట్లు చేశారు. సోషల్ మీడియాపై బ్యాన్ విధించిన నేపాల్ పరిస్థితి ఇప్పుడు

వివరాలు 2లో..

## డిజిటల్ అరెస్టుల పై సుప్రీం సీరియస్..!
### 3 వేల కోట్లు కొట్టేయడం పై.. మండిపాటు



న్యూ ఢిల్లీ: దేశ వ్యాప్తంగా అంతకంతకూ పెరిగిపోతున్న డిజిటల్ అరెస్టుల వ్యవహారం పై అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టుల పేరుతో ఇప్పటి వరకూ సైబర్ నేరస్తులు పేదలు, వృద్ధుల నుంచి 3 వేల కోట్లు కొట్టేయడం పై మండి పడింది. సైబర్ నేరస్తుల్ని ఉక్కు పిడికిలితో ఎదుర్కొనేలా ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. డిజిటల్ అరెస్టుల వ్యవహారం పై సుమోటో గా కేసు నమోదు చేసి విచారణ

వివరాలు 2లో..

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

- పేద విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడొద్దు.
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలు బందు నేపథ్యంలో నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సుమారు రూ.8 వేల కోట్లకుపైగా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్ల నిధులు కూడా ఇవ్వలేదన్నారు. గతం లో విద్యాసంస్థల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్సరం కాలంగా పోరాడితే రూ.1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ప్రభుత్వ మాట తప్పడంతో మళ్లీ విద్యాసంస్థలు బంద్ చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. విద్యాసంస్థలు బంద్ పాటించడంతో పేద పిల్లల తమ చదువులను నష్టపోయే పరిస్థితి వస్తుందని అన్నారు. పేద విద్యార్థులు తమ విద్యను నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. స్వయాన విద్యాశాఖ ను ముఖ్యమంత్రి వద్దే ఉంచుకొని పేద విద్యార్థులకు భరోసా లేకుండా చేశారన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు భరోసా ఇచ్చేలా ఫీజుల చెల్లింపు కోసం గ్యారంటీ ఇచ్చి.. భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగానే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఈ విధానాలే అనుసరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడం కాకుండా ఇవాళ వాటిని విడుదల చేయాలని అడుగుతున్న ప్రైవేటు యాజమాన్యాల పైన విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరిస్తున్నారని ఇది చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# పల్లెపల్లెనా వందేళ్ల ఉత్సావాలను జరపండి..

- డిసెంబర్ 26న ఖమ్మంలో ఉత్సావాల ముగింపు బహిరంగ సభ..
- మండల, పట్టణ కేంద్రాల్లో సిపిఐ వందేళ్ల పైలాన్లు నిర్మించాలి...
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి,( సాయి కౌశిక్),నవంబర్ 03,**ప్రతి గ్రామంలో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా నిర్వహించి నవభారత నిర్మాణంలో సిపిఐ నిర్వహించిన పాత్ర, ప్రజాసంక్షేమంకోసం చేసిన సుదీర్ఘపోరాటాల చరిత్రను వివరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల పరిధిలోని రుద్రంపూర్, పెనగడప గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామాసెంటర్లలో జరిగిన సమావేశాల్లో సాబీర్ పాషా ప్రజలను, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రానికి పూర్వమే కాన్పూర్లో ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రంకోసం అలుపెరగని పోరాటాలు చేసిందని, స్వతంత్రం అనంతరం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, హక్కులపై పోరాడిందని, పాలకులకు పలుసూచనలు చేసిందన్నారు. అధికారంకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసి పార్టీ ఒక్క కమ్యూనిస్టు పార్టీనేనని, ప్రజలకు నాటి నుంచి నేటివరకు అందిస్తున్న ఫలితంగానే భారతీయ రాజకీయ చరిత్రలో సుదీర్ఘంగా మనగలిగిన పార్టీగా సిపిఐ ఉందన్నారు. ఈ ఏడాది 26న వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మం నగరంలో జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభ, ఉత్సావాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి లక్షమందిని తరలించే లక్ష్యంతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సావాల జయప్రదానికి అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరాస్వామి, మండల నాయకులు నీడలా సుధాకర్, వెంకన్న, పుల్లయ్య, కట్టా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు లో ఉద్రిక్తత వాతావరణం.

- 144 సెక్షన్ అమలు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ మణుగూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 03,**మణుగూరులో ఒకసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది ఒక్కసారిగా కొన్ని వందలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఒకసారిగా బీరస్ కార్యాలయం పై దాడి చేశారు ఈ దాడిలో కార్యాలయం లో ఉన్న కుర్చీలు ఫర్నిచర్ సైతం ధ్వంసం చేసి పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఒక్క సారిగా పినపాక నియోజకవర్గం లోని ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మణుగూరు చేరుకోవడంతో పోలీసుల ఎంత ప్రయత్నం చేసినప్పటికీ అడ్డుకోలేక పోయారు. కార్యాలయంలోకి చచ్చుకొని వెల్లిన కాంగ్రెస్ నాయకులు ఆ కార్యాలయం మాదే అంటూ తమ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కబ్జా చేశారంటూ తమ కార్యాలయాన్ని తాము స్వాధీనం చేసుకున్నామని నినాదాలు చేశారు. ఒక్కసారిగా మణుగూరులో వాతావరణం వేడెక్కడంతో ఇరు పార్టీలు సైతం తమ కార్యకర్తలను మణుగూరు రావాలని పిలుపునీయడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడే సూచనల నేపథ్యంలో పోలీస్ అధికారులు భారీగా బందోబస్తు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసులను ఒక్కసారిగా మణుగూరు లో దింపారు. దాదాపు 600 మంది పోలీసులు మణుగూరులో బందోబస్తు నిర్వహించగా ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు ఘర్షణ పడే విధంగా నినాదాలు చేసుకోవడంతో ఈ విషయం కాస్త జిల్లా అధికారుల సైతం అలర్ట్ కావడంతో రాష్ట్ర ఉన్నతాధికారుల సూచనల మేరకు మణుగూరులో 144 సెక్షన్ విధించారు. ఈ ఘర్షణ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఏదైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేశారు అదే కార్యాలయం ముందు విలేకరుల సమావేశ%శీ% నిర్వహిస్తానని సోషల్ మీడియా వేదికగా ప్రకటించడంతో రాజకీయ వేడి కాస్త మరింత ఉద్రిక్తతకు దారితీసింది. ఈ పరిణామం లో ముందుగానే ఆలోచన చేసిన మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి భారీ బందోబస్తు నిర్వహించి స్పెషల్ పార్టీ పోలీసులతో మణుగూరు సైతం తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఇరు మండలాల నుంచి ఏ పార్టీ నాయకులు కార్యకర్తలు మణుగూరులో అడుగు పెట్టకుండా ఎక్కడికక్కడ కార్యకర్తలను అరెస్టు చేస్తూ మణుగూరులో వాతావరణం మరింత వేడెక్కకుండా పహారా కాశారు. ఈ ఉత్కృత్తత వాతావరణంలో ఎప్పుడు ఏమి జరుగుతుందని తెలంగాణ వ్యాప్తంగా మణుగూరు పై చర్చ జరిగింది. ఆ కార్యాలయం మాదంటే మాది అంటూ ఇరు పార్టీలు నినాదాలతో హోరెత్తిపోయిన పట్టణం ఇరుపాటి నాయకులను సమన్వయం చేస్తూ పోలీసులు సైతం ముందస్తు చర్యలు చేపట్టడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పటికీ పోలీసులు భారీ బందోబస్తు వలన ఎక్కడ కూడా చోటు చేసుకోకుండా పోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓ దాత ఇచ్చిన స్థలాన్ని కబ్జా చేసి పార్టీ మారిన రేగ కాంతారావు తనతో పాటు కార్యాలయం కూడా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం గా మార్చాలని ఇదేమిటి అని ప్రశ్నించిన మా కార్యకర్తలను ఆనాడు ఉడికించి కొట్టిన రోజులు ఉన్నాయని రేగా కాంతారావు పార్టీ మారితే కార్యాలయం కూడా పార్టీ మారుతుందా అందుకని తమ కార్యాలయాన్ని తాము సొంతం చేసుకున్నామని తెలిపారు. ఈ విషయం పై రేగా కాంతారావు స్పందిస్తూ సుమారు ఐదున్నర గంటలకు మణుగూరు చేరుకున్న ఆయన అంబేద్కర్ సెంటర్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాల్లాగా కార్యాలయం పై ఎవరు లేని సమయంలో దాడి చేయడం సరైన పద్ధతి కాదని మీ కార్యాలయం అని మీకు రుజువుంటే న్యాయ స్థానం వేదికగా నిరూపిస్తే తామే ఆ పార్టీ కార్యాలయం నుంచి వెళ్ళిపోతామని ఆయన ప్రకటించారు. ఈ ఉద్రిక్తత వాతావరణం లో ఎప్పుడు ఏమి జరుగుతుందని ఉత్కంఠ మణుగూరు లో దాదాపు సాయంత్రం 8 గంటల వరకు కూడా ఉత్రికత వాతావరణం నెలకొన్నది.

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి.

**ప్రభుత్వ వైద్య కళాశాలలో వైట్ కోట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 03,**వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు ( ఎంబీబీఎస్) వైద్య వృత్తిలో అడుగు పెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలి అని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నలబై రెండు శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి.

- బీసీల అగ్రహానికి గురికావద్దు.
- మేమెంతో మాకంత అనే వాటా ప్రకారం ఇవ్వండి.
- అందరూ అనుకూలమే.. అడ్డుపడేది ఎవరు.?
- బీసీలపై కపట ప్రేమ చూపితే ఖబడ్దార్..
- పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 03,**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను నలబై రెండు శాతానికి పెంచే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించి అమలు చేసే విధంగా కృషి చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన తర్వాత పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న బీసీల పట్ల వివక్షత చూపించడం సరికాదని, జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి వాటా వారికి దక్కే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లతో ఎస్సీ, ఎస్టీ ప్రజలు కొంతమేరకు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని, అత్యధిక ప్రజలు గలిగిన బిసి సామాజిక వర్గంకు తమ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం వలన సమానత్వం సాధించలేక పోతున్నారని, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల విషయంలో బీసీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలుకై శాసనసభలో బిల్లు ఆమోదించి గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి పంపి ఏడు నెలలు కావస్తున్న తొమ్మిదవ షెడ్యూల్ లో ఈ బిల్లు చేర్చి న్యాయ పరమైన రిజర్వేషన్లు ఇచ్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నలబై రెండు శాతం రిజర్వేషన్లు అమలులో ఉప వర్గీకరణ చేసి అట్టడుగు వర్గ బిసి పేద ప్రజలకు కూడా సమన్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఏ ప్రభుత్వమైన ఏర్పాటు కావడానికి బీసీ ప్రజల ఓట్లు చాలా కీలకమని వీరిని ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నారే తప్ప ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లి అమలు చేయించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకోవాలన్నారు. అన్ని పార్టీలు బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధితో నలబై రెండు శాతం రిజర్వేషన్ల అమలుకు ముక్తకంఠంతో ఇవ్వాలని చెబుతుంటే మరి కోర్టుల చుట్టూ కేసులు పెడుతూ ఎందుకు అడ్డుపడుతున్నారో ప్రభుత్వ పెద్దలే ఆలోచించుకోవాలన్నారు. భవిష్యత్తులో బీసీ ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాలు కూడా కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తక్షణమే కాంగ్రెస్, బిజెపి పార్టీలు నలబై రెండు శాతం రిజర్వేషన్ల పట్ల ద్వంద వైఖరి వహించకుండా అమలు కోసం చిత్తశుద్ధితో పార్లమెంట్ లో బిల్ పాస్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలలలో చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలి...

- శ్రీమతి విద్యా చందన, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 03,**పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరగవాగు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యానంబైలు లను అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ) శ్రీమతి విద్యా చందన సందర్శించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేస్తారా మరి జడ్పీహెచ్ఎస్. కరకవాగు పాఠశాలలో 110 మంది విద్యార్థులకు గాను, ఎఫ్ ఆర్ ఎస్ లో 69 మంది మాత్రమే హాజరయ్యారని,విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా 100% ఉండేలా చూడాలని, ఎం ఓ ఎం బి లో మంజూరైన టాయిలెట్స్ నిర్వహణ గ్రాంట్ తో వెంటనే వినియోగంలోకి వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. స్పెషల్ కాంపెయిన్ లో భాగంగా గదులలో ఉన్న స్క్రాప్ ను వెంటనే మున్సిపాలిటీ వారి ద్వారా పాఠశాల నుంచి తరలించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, తరగతి గదులను వినియోగంలోకితేవాలన్నారు. అదేవిదంగా ప్రయోగశాల విద్యార్థులకు అందుబాటులో, వినియోగంలో ఉండేలా చూడాలన్నారు.పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు గడ్డి ఎక్కువగా పెరిగి ఉన్నందున, స్థానిక మున్సిపాలిటీ వారిచే, సానిటరీ వర్కర్స్ చే శుభ్రం చేయించాలన్నారు.కంప్యూటర్ ల్యాబ్ ను రెగ్యులర్ గా వినియోగిస్తూ ఫిజిక్స్ వాలా ఖాన్ అకాడమీకి సంబంధించిన పాఠ్య అంశాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి, వారు వినియోగించేలా చూడాలన్నారు. యానంబైలును సందర్శించి, పాఠశాలలో శిదిలావస్థలో ఉన్న రెండు గదులను వెంటనే తొలగించేటట్లు ప్రపోసల్ సమర్పించాలని, వంట వారు శిథిలమైన గదిలో ఉండకుండా, మరొక చోట వంట చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు జడ్పీహెచ్ఎస్ సూచించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను డైనింగ్ హాల్లో జరిగే విధంగా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్డు కొరకు మంజూరైన గ్రాంట్ వివరాలు,పనులు ఆగిన కారణాలను జిల్లా కార్యాలయానికి సమర్పించాలన్నారు.పాఠశాల ఆవరణలో వినియోగంలో లేని మరుగుదొడ్లు 4 వరకు ఉన్నాయని, వాటిని వెంటనే వినియోగం లోకి తెచ్చుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.యానంబైలు, ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు గైర్హాజరు అవడంతో, ఇద్దరు ఉపాధ్యాయులకి ఒకే రోజు సెలవుని ఏ విధంగా మంజూరు చేశారో, సంబంధిత వివరాలను జిల్లా కార్యాలయానికి పంపమని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.కలెక్టర్ సూచించిన సాధారణ మొక్కలు, ఔషద మొక్కలు ప్రతీ పాఠశాలలో ఖచ్చితంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్శనలో పాల్వంచ ఎంపీడీవో,భాస్కర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎస్,కె. సైదులు, ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ కుమార్, పుల్లారావు, ఏ పీఓ రంగా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5న భీష్మా రావు 40వ వర్ధంతి సందర్భంగా పుస్తకావిష్కరణ సభ.

- సభకు హాజరుకానున్న తమ్మినేని, జాన్ వెస్లీ...
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 03,** భద్రాచలం మార్క్సిస్టు పార్టీ డివిజన్ ఉద్యమ నిర్మాతల లో ఒకరైన భక్తుల భీష్మారావు 40వ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంపై రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల 5వ తారీఖున భద్రాచలం పట్టణంలోని స్థానిక గుప్తా ఫంక్షన్ హాల్ నందు జరగనుందని ఈ సభను పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం తమ ప్రాణాలను అర్పించిన బండారు చంద్రరావు భక్తుల భీష్మారావు శ్యామల వెంకటరెడ్డి పులిరామయ్య వంటి నాయకుల త్యాగఫలమే భద్రాచలం నియోజవర్గ అభివృద్ధి అని అన్నారు. నాయకులను చంపినంత మాత్రాన ఉద్యమం ఆగదని నిరూపిస్తూ చంద్రరావు భీష్మారావు కుటుంబ సభ్యులు పార్టీ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తూ నాయకత్వ స్థాయిలో నిలిచారని అన్నారు. 35 సంవత్సరాల పాటు ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన కమ్యూనిస్టులు ఏ ఒక్క అవినీతి మరక లేకుండా పాలనందించారని వారికి స్ఫూర్తి అమరవీరులైన అని మచ్చ స్పష్టం చేశారు. అటువంటి అమరవీరుల చరిత్రలు నేటి తరం యువతకు తెలియజేసేందుకే భీష్మారావు గారి జీవిత గాధను పుస్తక రూపంలో కామ్రేడ్ హైమావతి రచించారని అన్నారు. అమరవీరుల త్యాగాలతో పులితమైన భద్రాచలం నియోజకవర్గం లో భీష్మ రావు గారి చరిత్ర తో కూడిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు బండారు రవికుమార్ తదితర నాయకులు హాజరవుతున్నారని అన్నారు. పట్టణంలోని గుప్తా ఫంక్షన్ హాల్ లో ఐదో తారీకు సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ సభలను విజయవంతం చేసేందుకు పట్టణ వ్యాప్తంగా విస్తృత జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకటరామా రావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నర్సింగరావుపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**సి.కే న్యూస్ నవంబర్ 3 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** స్థానిక నర్సింగరావు పల్లి లో శ్రీరామ మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు వి,వో చిర్ర గాయత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు ధర్మసాగర్ మండలం తాసిల్దార్ సదానందం ,ఎంపీడీవో అనిల్ కుమార్ హాజరై ప్రారంభంలో టెంకాయను కొట్టి రుబ్బెన్ కట్ చేసినారు.

తదనంతరం ఏపీఎం దేవానంద్ మహిళలు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం

రైతుకు మద్దతు ధర బోనస్ కల్పిస్తుంది రైతులు ఎవరు బయట దళారులకు ధాన్యమును అమ్ముకొని మోసపోవద్దు మన మహిళా సెంటర్ లోనే ధాన్యం అమ్మాలని మేలు రకం ధాన్యానికి 2,389 రూపాయలు సన్న రకానికి అదనంగా 500 రూపాయల బోనస్ వస్తుందని ,దొడ్డు రకానికి 2,369 రూపాయలు మీరు ఎన్ని కింటాన్లో ధాన్యం అమ్ముతారో వాటితో పాటు బోనస్ డబ్బులు కలిపి మీకు ప్రభుత్వం అందిస్తుంది .సన్న రకం సన్న రకంలోడు ,దొడ్డు దొడ్డు రకం లోడు వేరువేరుగా పంపాలి, ఈ పద్ధతిని మీరు తూచా తప్పకుండా పట్టించుకోవాలి , దొడ్డు సన్న ధాన్యమును మార్చేసి పంపితే మీరు ఆ విషయంలో వెనుకబడతారు. మీరు ఈ విషయము గుర్తుంచుకోవాలి. రైతులందరూ ఐకెపి సెంటర్లను ఉపయోగించుకోవాలి. రైతులందరూ ధాన్యాన్ని దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరచి నాణ్యతతో కూడుకున్న ధాన్యమును తీసుకొని సెంటర్ కు రావాలి కాంటాపెట్టేటప్పుడు 41 కిలోలు మాత్రమే తూకం పెట్టాలి దానికంటే ఎక్కువ కిలోలు ధాన్యమును కాంట పెట్టినట్లయితే ఆ మిల్లర్ల మీద అధికారులు తగిన చర్యలు తప్పవు అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చిర్ర సంధ్యారాణి టాబ్ ఇంచార్జ్ సునీత యాద లలిత బండారి అనిత బండారి లక్ష్మి సిసి కవిత పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ యాద కుమార్ ప్రభుత్వ అధికారులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

## క్యాతంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**సి.కే న్యూస్ నవంబర్ 3 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**

స్థానిక క్యాతంపల్లి గ్రామంలో శ్రీరామ ఆంజనేయ మహిళా సమాఖ్య వి,వో అధ్యక్షురాలు గంగారపు స్వప్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు ధర్మసాగర్ మండలం తాసిల్దార్ సదానందం ,ఎంపీడీవో అనిల్ కుమార్ హాజరై ప్రారంభంలో టెంకాయను కొట్టి రుబ్బెన్ కట్ చేసినారు.

తదనంతరం ఏ.పీ.ఎం దేవానంద్ మహిళలు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం

రైతుకు మద్దతు ధర బోనస్ కల్పిస్తుంది రైతులు ఎవరు బయట దళారులకు ధాన్యమును అమ్ముకొని మోసపోవద్దు మన మహిళా సెంటర్ లోనే ధాన్యం అమ్మాలని మేలు రకం ధాన్యానికి 2,389 రూపాయలు సన్న రకానికి అదనంగా 500 రూపాయల బోనస్ వస్తుందని ,దొడ్డు రకానికి 2,369 రూపాయలు మీరు ఎన్ని కింటాన్లో ధాన్యం అమ్ముతారో వాటితో పాటు బోనస్ డబ్బులు కలిపి మీకు ప్రభుత్వం అందిస్తుంది .సన్న రకం సన్న రకంలోడు ,దొడ్డు దొడ్డు రకం లోడు వేరువేరుగా పంపాలి, ఈ పద్ధతిని మీరు తూచా తప్పకుండా పట్టించుకోవాలి , దొడ్డు సన్న ధాన్యమును మార్చేసి పంపితే మీరు ఆ విషయంలో వెనుకబడతారు. మీరు ఈ విషయము గుర్తుంచుకోవాలి. రైతులందరూ ఐకెపి సెంటర్లను ఉపయోగించుకోవాలి. రైతులందరూ ధాన్యాన్ని దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరచి నాణ్యతతో కూడుకున్న ధాన్యమును తీసుకొని సెంటర్ కు రావాలి కాంటాపెట్టేటప్పుడు 41 కిలోలు మాత్రమే తూకం పెట్టాలి దానికంటే ఎక్కువ కిలోలు పెట్టినట్లయితే మిల్లర్లు ఎవరైతే ఉంటారో వారి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో రాచకొండ రమ, కే అనిత ,ఎం,డి హమీద, దూల ఉమా, సిసి దానయ్య, సిసి నిత్యానందం, మహిళలు ,ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీమత్స్యగిరి గుట్టపై ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వాణ.

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.
- పది లక్షల నిధులు కేటాయించి ఘాటు రోడ్డు కు శంకుస్థాపన.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 3.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ఇష్ట దైవం పుణ్యక్షేత్రము శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గుట్టపైన స్వామివారి అమ్మవార్ల బ్రహ్మోత్సవాల లో భాగంగా కమనీయమైన కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో వేదమంత్రాల ఉచ్చరణతో పండితుల ద్వారా నిర్వహించినారు. గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి సమక్షంలో ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించినారు. కల్యాణ మహోత్సవానికి బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రత్యేక పూజలు చేసినారు. ఎంపీ నిధులు నుండి పది లక్షల రూపాయలు ఘాటు రోడ్డు సిసి రోడ్డుకు కేటాయించి భూమి పూజ శంకుస్థాపన చేసినారు. కల్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం పాలకవర్గం సభ్యులు ఏర్పాటు చేసినారు. చైర్మన్ ధర్మకర్తలు మీడియాతో మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి ఎవరైనా దాతలు ఉంటే విరాళం అందజేయవచ్చునని. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దేవస్థానం గుడిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భక్తులకు అన్ని రకాలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ఆలయ ధర్మకర్తలు ఈతాప రాములు బండిరవి కొడితల నాగరాజు రేఖల ప్రభాకర్ జక్కల కేతమ్మ మైసొల్లా వెంకటేశం కొమిరే బాలేశ్వర్ కందుల శ్రీను గుండు జగన్మోహన్ రెడ్డి అంబాల ఉషయ్య స్థానిక మండల నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ సామ రామిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ తుమ్మల శ్రీనివాస్ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య భక్తిని సహదేవ్ కాసుల వెంకన్న మైసొల్ల ప్రవీణ్ మరియు ఆర్డిఓ శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ ఎమ్మార్వో సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని




స్వామివారి కల్యాణ మహోత్సవంలో భగవంతుని ఆశీస్సులు పొందినారు.

# భారత మహిళా క్రికెట్ క్రీడాకారిణిలకు అభినందనలు

**ర్యాలీ నిర్వహించిన శ్రీ సివి రామన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే నరసింహారావు**

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఐసీసీ ప్రపంచ ఛాంపియన్ గా భారత మహిళా టీం గెలిపొందిన సందర్భంగా వారికి అభినందన గా శ్రీ సివి రామన్ కాలేజ్ ఖమ్మం స్టూడెంట్స్ గర్ల్స్ ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారు . టీం ప్లేయర్స్ కు అభినందనలు చెబుతూ మైకు దగ్గర నినాదాలు చేస్తూ ఖమ్మం వీధులలో మహిళలకు స్ఫూర్తిని నింపారు. పలువురు పెద్దలు అధికారులు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం ఆళ్ల పావని మహిళా అధ్యాపకురాళ్ళు ప్రిన్సిపల్ కే నరసింహారావు నరసింహారావు పాల్గొన్నారు



## సాయిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సి.కే న్యూస్ నవంబర్ 3 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** స్థానిక సాయి పేట గ్రామంలో సూర్యోదయ మహిళా సమైక్య ఇంచార్జ్ కె రజిత ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు ధర్మసాగర్ మండలం తాసిల్దార్ సదానందం ,ఎంపీడీవో అనిల్ కుమార్ హాజరై ప్రారంభంలో టెంకాయను కొట్టి రుబ్బెన్ కట్ చేసినారు.

తదనంతరం ఏపీఎం దేవానంద్ మహిళలు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం

రైతుకు మద్దతు ధర బోనస్ కల్పిస్తుంది రైతులు ఎవరు బయట దళారులకు ధాన్యమును అమ్ముకొని మోసపోవద్దు మన మహిళా సెంటర్ లోనే ధాన్యం అమ్మాలని మేలు రకం ధాన్యానికి 2,389 రూపాయలు సన్న రకానికి అదనంగా 500 రూపాయల బోనస్ వస్తుందని ,దొడ్డు రకానికి 2,369 రూపాయలు మీరు ఎన్ని కింటాన్లో ధాన్యం అమ్ముతారో వాటితో పాటు బోనస్ డబ్బులు కలిపి మీకు ప్రభుత్వం అందిస్తుంది .సన్న రకం సన్న రకంలోడు ,దొడ్డు దొడ్డు రకం లోడు వేరువేరుగా పంపాలి, ఈ పద్ధతిని మీరు తూచా తప్పకుండా పట్టించుకోవాలి , దొడ్డు సన్న ధాన్యమును మార్చేసి పంపితే మీరు ఆ విషయంలో వెనుకబడతారు. మీరు ఈ విషయము గుర్తుంచుకోవాలి. రైతులందరూ ఐకెపి సెంటర్లను ఉపయోగించుకోవాలి. రైతులందరూ ధాన్యాన్ని దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరచి నాణ్యతతో కూడుకున్న ధాన్యమును తీసుకొని సెంటర్ కు రావాలి కాంటాపెట్టేటప్పుడు 41 కిలోలు మాత్రమే తూకం పెట్టాలి దానికంటే ఎక్కువ కిలోలు పెట్టినట్లయితే మిల్లర్లు ఎవరైతే ఉంటారో వారి మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందిఅన్నారు .సాయి పేట గ్రామ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ ధర్మసాగర్ ఎమ్మార్వో ,ఎంపీపీ దృష్టికి ఈ ధాన్యం ప్రక్కనే గవర్నమెంట్ భూమి ఉంది ఆ భూమిని సర్వే చేసి రైతులకు దాన్యం కొరకు గోదాములు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కే రజిత ట్యాబు ఇంచార్జ్ ,ఎం లత. ఎం లలిత ,ఎం జోష్ణ, ఎం నిర్మల ,మండల రమరవి ,మాజీ సర్పంచ్ మామిడి రవీందర్, మహిళలు ,రైతులు ,గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు లో హెచ్.పీ గ్యాస్ లేక అవస్థలు పడుతున్న మండల ప్రజలు ,

నిద్ర వ్యవస్థలో అధికార యంత్రాంగం ,




**సీకే న్యూస్ ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ 15 రోజుల నుంచి అందుబాటు లేకపోవడం వల్ల, మండల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని , ప్రజలు గ్యాస్ గూడెం వద్దకు వస్తే తాళాలు వేసి అక్కడ ఎవరు అందుబాటులో లేకపోవడం వల్ల మండల ప్రజలు అవస్థలు పడుతున్నారని , జూలూరుపాడు హెచ్.పీ గ్యాస్ బినామీ పేర్లతో నడిపిస్తున్నారని ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలానికి చెందిన , రేషన్ షాప్ కోట డీలర్ నునవత్ వసంతరావు కు తప్పుడు పత్రాలతో ఏజెన్సీ నిర్వహిస్తున్నారు , అధికార యంత్రాంగం నిద్ర వ్యవస్థలో ఉండటంవల్ల బినామీల దోచుకుంటున్న పరిస్థితి జూలూరుపాడు లో నెలకొంది జూలూరుపాడు నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ యువతి యువకులు జీవనోపాధికై దరఖాస్తు చేసుకున్న వారికి కాకుండా ఈ జిల్లాకు సంబంధం లేని బినామీలకు ఏ విధంగా గ్యాస్ ఏజెన్సీ అప్ప చెప్పారని నిజమైన అర్హులను గుర్తించి విచారణ జరిపి మండల ప్రజలకు హెచ్.పీ గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తక్షణమే విచారణ జరిపి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఏజెన్సీ పొందిన వారిపై చర్యలు తీసుకుని జూలూరుపాడు మండలంలో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీని తెరచి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు స్పందించాలి

## మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్




**సి కె న్యూస్ ప్రతినిధి:** మై భారత్ ఖమ్మం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కమరతపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కడారి ఉష బ్లాక్ ఫ్లవర్ స్పోర్ట్స్ మీట్ దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, షటిల్ మరియు రన్నింగ్ ఆటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మెడల్స్ షీల్డ్స్ అందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమునకు తమ యొక్క సహాయ సహకారాలు అందించినందుకు గాను దరిపల్లి విద్యా సంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డా. దరిపల్లి కిరణ్ కి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిరంజీవి కి మరియు కళాశాల యాజమాన్యానికి మై భారత్ ఖమ్మం వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

## జానకిపురంలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం.



**సి కె న్యూస్ నవంబర్ 3 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక జానకిపురం లో భారతి మహిళా సమైక్య సంఘం వివో అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.


ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు ధర్మసాగర్ మండల తాసిల్దార్ సదానందం ధర్మసాగర్ మండల ఎంపీడీవో అనిల్ కుమార్ ప్రారంభంలో టెంకాయను కొట్టి రుబ్బెన్ కట్ చేసినారు.

తదనంతరం ఏపీఎం దేవానంద్ మహిళలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వారు రైతులకు మద్దతు ధర బోనస్ కల్పిస్తుంది రైతులు ఎవరు బయట దళారులకు దాన్యమును అమ్మరాదని మన మహిళా సెంటర్ లోనే ధాన్యం అమ్ముకొని ఉండాలి మీ ధాన్యం మేల్ రకానికి 2,389 ధర సన్నరాకానికి ఉంటుంది అదనంగా 500 బోనస్ వస్తుంది దొడ్డు రకం ధాన్యముకు 2,369 రూపాయలు చొప్పున మీరు ఎన్ని కింటాన్లు ధాన్యం అమ్ముతారో వాటితో పాటు బోనస్ డబ్బులు కలిపి మీ అకౌంట్లో జమవుతుంది మీరు సన్న రకం సన్న రకం లోడు, దొడ్డు రకం దొడ్డు రకం లోడు వేరువేరుగా పంపాలి ఈ పద్ధతిని మీరు పాటించాలి ఈ విషయం గుర్తుంచుకోవాలి రైతులందరూ ఈ ఐకెపి సెంటర్ను ఉపయోగించుకోవాలి రైతులందరూ ధాన్యాన్ని దుమ్ము, ధూళి ,లేకుండా నాణ్యతతో కూడుకున్న వాటిని తీసుకొని సెంటర్ కు రావాలి కాంటా పెట్టేటప్పుడు 41 కిలోలు మాత్రమే తూకం పెట్టాలి దానికంటే ఎక్కువ తూకం పెట్టినట్లయితే మిల్లర్లు ఎవరైతే ఉంటారో వారి మీద అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పవిత్ర వివో శైలజ సిఏ కవిత రజిత రేవతి శ్యామల అనిత ప్రభుత్వ అధికారులు మహిళలు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అరాచకాలకు అడ్డు,అదుపు లేకుండా పోయింది: కమల్ రాజు, సండ్ర వెంకటవీరయ్య

- సామినేని రామారావు హత్య పక్క దారి పట్టించే కుట్ర జరుగుతుంది
- కేవలం మధిర నియోజకవర్గంలోనే హత్యలు ఎందుకు జరుగుతున్నాయి..? భట్టి సమాధానం చెప్పాలి
- హత్య జరిగి మూడు రోజులైన నిందితులను ఎందుకు పట్టుకోలేదు..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పాతర్లపాడు ప్రెస్మీట్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,లింగాల కమల్ రాజు,సిపిఎం నేతలు మడుపల్లి గోపాల్ రావు,మాధినేని రమేష్..

సిపిఎం సీనియర్ నేత,మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య చాలా దారుణమని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఖండించారు.సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల ఆరాచకాలు పెరిగిపోయాయని,ఎవరి అండతో హత్యలు జరుగుతున్నాయని ప్రశ్నించారు.హత్య రాజకీయాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్యను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని వారన్నారు. విచారణ పేరుతో రామారావు కుటుంబాన్ని పోలీసులు వేధిస్తున్నారని అది సరైంది కాదని వారు అన్నారు.మధిర నియోజకవర్గంలో ప్రతిపక్షం లేకుండ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తుంది తీవ్ర విమర్శలు చేశారు. పోలీసులు అధికార పార్టీ ఒత్తిడికి లొంగకుండ,నిష్పక్షపాతంగా విచారణ జరిపి కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ మీడియా సమావేశంలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మాదినేని రమేష్, వత్సవాయి జానకి రామయ్య,బిఆర్ఎస్ మండల కార్యదర్శి వెంకట రామయ్య, సీపీఎం మండల కార్యదర్శి రచాబంటి రాము, నాయకుల కొల్లి బాబు,సామినేని అప్పారావు,వెంకటేశ్వర్లు, పానకాల రావు,వేముల నర్సయ్య, చావ హనుమంత్ రావు, కోపూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులకు మతిభ్రమించింది


**హత్య రాజకీయాలు చేసేది సిపిఎం**
**ప్రజల సంక్షేమం కోసం పనిచేసేది కాంగ్రెస్**
**భట్టి విక్రమార్క పై ఆరోపణలు సిపిఎం విజ్ఞతకే వదిలేస్తున్నాం**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

సిపిఎం నాయకులకు మతిభ్రమించి డిప్యూటీ సీఎం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది అన్నారు. స్పందించిన డిప్యూటీ సీఎం హత్య చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని తెలియజేశారు. హత్య రాజకీయాలు చేస్తున్నది ఎవరు గోకినపల్లి తెల్దారుపల్లి గ్రామాల్లో జరిగిన ఘటనలే నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, పథకాలకు ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే జీర్ణించుకోలేక సిపిఎం కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాల ముద్ర వేయడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ ఆరోపించినట్లు కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు చేయదని కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాలు ఆరోపించిన గ్రామాల్లో భట్టి విక్రమార్కకు బ్రహ్మరథం పట్టి గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో అధిక మెజార్టీ వచ్చింది తెలియజేశారు. పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని పోలీసు ఉన్నతాధికారులు త్వరలోనే హత్య మిస్టరీని ఛేదిస్తారని స్పష్టం చేశారు. సామినేని రామారావును హత్యగావించిన నిందితులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. సీనియర్ నాయకులు హత్య గావించబడినప్పుడు సమన్వయంతో ఉండాలి కానీ రాజకీయ ప్రాబల్యం కోసం ఇతర పార్టీలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీని ప్రశ్నించారు. అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హత్య రాజకీయాలను సహించడని సుస్పష్టం చేశారు. ఇప్పటికైనా సిపిఎం కాంగ్రెస్ పార్టీపై నిరాధరణమైన ఆరోపణలు, నిందారోపణలు, అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య మండల నాయకులు కొప్పుల గోవిందరావు కన్యబోయిన గోపి, కూరపాటి కిషోర్, బందెల నాగార్జున, చట్టు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ ఓర్సు వీరభద్రం, ఎస్.కె అబ్దుల్ మజీద్ పాషా, ఎస్కే కాసిం, దేశపోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషితో మూడు మండల పరిషత్ నూతన భవన నిర్మాణాలకు 58 కోట్లు నిధులు మంజూరు..




- మధిర మండల పరిషత్ కార్యాలయ నిర్మాణానికి 21 కోట్లు మంజూరు..
- ఎర్రుపాలెం మండల పరిషత్ కార్యాలయానికి 18.75 కోట్లు.
- బోనకల్లు మండల పరిషత్ కార్యాలయానికి 18.25 కోట్లు నిధులు మంజూరు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గంలో మధిర ,ఎర్రుపాలెం, బోనకల్లు మండల పరిషత్ ల నూతన భవనాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తయారు చేయాలని సంకల్పంతో ఇప్పటికే కోట్ల రూపాయలను వెచ్చించి మధిర నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క నూతనంగా మరో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ 58 కోట్ల రూపాయలతో మూడు మండల పరిషత్ నూతన భవనాలు నిర్మాణం త్వరలో చేపట్టనున్నారు. భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధిర నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఎల్కుర్తిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**సి కె న్యూస్ నవంబర్ 3 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** స్థానిక ఎల్కుర్తి గ్రామంలో ప్రగతి సమైక్య సంఘం అధ్యక్షురాలు స్వరూప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.


ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు ధర్మసాగర్ మండలం తాసిల్దార్ సదానందం,ధర్మసాగర్ మండలం ఎంపీడీవో అనిల్ కుమార్ ,ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభంలో కొబ్బరికాయ కొట్టి రుబ్బెన్ కటింగ్ చేసినారు.

తదానంతరం ఏ,పి,ఎం దేవానంద్ మహిళలు, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర తో పాటు బోనస్ కల్పిస్తుంది రైతులు అందరూ ఎవరు బయట దళారులకు దాన్యమును అమ్ముకోరాదు. అమ్మి మోసపోవద్దు మహిళా సెంటర్లలోనే ధాన్యం అమ్ముకొని ఉండాలి మీరు తీసుకొచ్చిన ధాన్యం మేలు రకానికి ధర 2,389 రూపాయలు సన్న రకానికి 500 బోనస్ ఇస్తుంది, దొడ్డు రకానికి ధర 2,369 రూపాయలు ఉంటుంది, మీరు ఎన్ని క్వింటాన్లో ధాన్యము అమ్ముతారో వాటితో పాటు బోనస్ డబ్బులు కలిపి మీ అకౌంట్ కు అందిస్తారు.సన్న రకం సన్న రకంలోడు, దొడ్డు రకం లోడు వేరువేరుగా తీసుకొని రావాలి.ఈ పద్ధతిని మీరు పాటించాలి. ఇట్టి అంశమును గుర్తుంచుకోవాలి.రైతులందరూ ఐకెపి సెంటర్లను ఉపయోగించుకోవాలి, రైతులందరూ ధాన్యాన్ని దుమ్ము, ధూళి లేకుండా నాణ్యతతో కూడిన ధాన్యమును తీసుకొని సెంటర్ కు రావాలి.కాంటపెట్టేటప్పుడు 41 కిలోలు మాత్రమే తూకం పెట్టాలి.దానికంటే ఎక్కువ తూకం మిల్లర్లు పెట్టినట్లయితే వారి మీద అధికారులు చర్య తీసుకుంటారన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధారస రూప, వి,వో,ఏ ,ఉమాదేవి మమత, ప్రమీల, సరిత, విద్యా, రజిత ,మనమ్మ, అధికారులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## చేప పిల్లలను లక్ష్యం మేర పెంచేందుకు సకాలంలో చెరువుల్లో వదలాలి"

**మంత్రి వాకాటి శ్రీహరి..**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 03,** రాష్ట్రవ్యాప్తంగా చేపల ఉత్పత్తి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో సోమవారం హైదరాబాద్ నుండి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించామని, ఇందుకోసం రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించామని తెలిపారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలు టెండర్ ప్రక్రియ పూర్తయిన జిల్లాల్లో చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మాంసాహారం లో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు చేపల ప్రోటీన్ విలువ, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, శాసనసభ్యులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

ఈ వీడియో కాన్ఫరెన్సుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను సకాలంలో వదులుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైందని, మిగిలిన చెరువుల్లో నీటి లభ్యతను పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని చేప పిల్లల వదలికకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు మరియు లబ్ధిదారుల వివరాలను నమోదు చేసేందుకు "టీ మత్స్య మొబైల్ యాప్" పై ఇప్పటికే అవగాహన కల్పించామని, ప్రతి లబ్ధిదారు ఇందులో తమ వివరాలను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా మత్స్యశాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రానిస్తున్న పేద యువతికి ఆర్థిక సహాయం 10.000 చెక్కునుఅందజేసిన సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి...



**.. సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

ముదిగొండ మండలం గంధశిరి కి చెందిన బయ్యా ఉమా చదువు డిగ్రీ పూర్తి చేసి రాష్ట్ర స్థాయి సెప్టెంబర్ లో సికింద్రాబాద్ లో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని 12:46 నిముషాల సమయంలో పరుగు పందెం లో మొదటి స్థానం లో నిలిచి,అక్టోబర్ 7,8,9 తేదీల్లో నేషనల్ స్థాయి గోవాలో జరిగే 100,1500,400 మీటర్ల పరుగు పందెం లో పాల్గొనేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో తన వంతుగా ఉమాకు రూ. 10వేల చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందజేసిన సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి.

## జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 3.**

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు సార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

విషయం.రీసెంట్గా యాదాద్రి భువనగిరి జిల్లా మరియు వివిధ మండలాలలో 82 వైన్ షాపులకు టెండర్లు ఇవ్వడం జరిగింది టెండర్లో కొంతమంది పాల్గొని స్వాధీనం చేసుకున్నారు. కావున కొత్తగా వైన్ షాపులను స్వాధీనం చేసుకున్న వారికి విజ్ఞప్తి చేయాలని చేయడం జరిగింది. జిల్లా కేంద్రంలో మరియు వివిధ మండలాలలో వైన్ షాపులు మెయిన్ రోడ్డుకు ఉండడం వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి వచ్చే పోయే వాహనాలకు వైన్ షాప్ల దగ్గర ఇబ్బంది కలుగుతున్నాయి యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోతున్నాయి కావున మెయిన్ రోడ్డుకు కిలోమీటర్ దూరంలో వైన్ షాపులు పెట్టాలని కలెక్టర్ గారికి %ఎతీజూం% ఆధ్వర్యంలో వినతిపత్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహకార దర్శి ఇటుకల దేవేందర్ మాదిగ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ మాదిగ ముత్యాల చందు మాదిగ నగేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం...



- జవహర్ లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ తో ఒప్పందం
- సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధనకు ఇదొక ముందడుగు


**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 03,**
సింగరేణి ప్రాంతంలో ఓబీ, ఫ్లైయాష్ లోని రేర్ ఎర్త్ ఎలిమింట్ల వెతికితీతకు పరిశోధన దేశ, విదేశాల్లో కీలక ఖనిజ వ్యాపారాల పరిశోధనలకు పరస్పర సహకారంతో ముందుకు సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోంది. సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఒప్పందం ఉద్దేశాలను వివరించారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున దేశ, విదేశాల్లో వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలని నిర్ణయించిందని, వీటిలో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పైన ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించామన్నారు .తాము ఒప్పందం కుదుర్చుకున్న జె ఎన్ ఎ ఆర్ డి డి సి సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశంలోనే కాక విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్ లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్ లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటామన్నారు. భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించుకోవడానికి వీలుంటుందన్నారు.

ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. సింగరేణి తో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణికి మైనింగ్ లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం (కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీ బక్తాంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి నిధులు - ప్రజల కృతజ్ఞతాభినందనాలు

భట్టి విక్రమార్క కి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మధిర నియోజకవర్గంలోని ములుగుమాడు (వి), ఎర్రుపాలెం (మ) గ్రామ పరిధిలో ఉన్న శ్రీ బక్తాంజనేయ స్వామి దేవస్థానం పునర్నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం .రూ.1.29 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధుల (%ాజూవఎఖుశ్రీ ఱవజవశ్రీశీజూఎవత్ ఫీబఅ -% 2025-26) కింద ఈ నిధులను విడుదల చేయడం విశేషం.
ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శ్రీ రామాలయ నిర్మాణం కూడా చేపట్టనున్నారు. దేవాలయ పునర్నిర్మాణం ద్వారా గ్రామ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి మార్గం సుగమమవుతుందని భక్తులు భావిస్తున్నారు.
ఈ సందర్భంలో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయ ప్రజల దీర్ఘకాల స్వప్నం సాకారం అయ్యేలా చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, యువతీ యువకులు ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
భక్తుల అభిప్రాయం ప్రకారం, భట్టి విక్రమార్క కృషి వలన దేవస్థాన అభివృద్ధి సాధ్యమైంది. ఇది కేవలం ఒక ఆలయ పునర్నిర్మాణం మాత్రమే కాదు ు మన ఆచార సంప్రదాయాల పునరుద్ధరణకు ఇది చిహ్నంఅని పేర్కొన్నారు.
ప్రభుత్వం ఈ పనులను నాణ్యతా ప్రమాణాలతో, విధివిధానాలకు అనుగుణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖమ్మం కి ఆదేశాలు జారీ చేసింది. పనుల పురోగతిని అనుసరించి నిధులు విడులవుతాయని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
ఈ నిర్ణయం గ్రామ ప్రజలందరికీ ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఆనందాన్ని కలిగించింది.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మోహీద్ పటేల్




**అక్టోబర్ 4 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని ఖానాపూర్ స్టేజీ సమీపంలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం పట్ల నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మోహీద్ పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన హృదయాన్ని కలచివేసిందని పేర్కొంటూ, గాయపడిన వారికి ఉత్తమ వైద్యం అందించాల్సిందిగా మోహీద్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పలు అభివృద్ధి పనులకు మేయర్, పంచకర్ల శంకుస్థాపన





**విశాఖపట్నం, సి కే న్యూస్** విశాఖ నగర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.
సోమవారం ఆయన జీవీఎంసీ 8 వ జోన్ (పెందుర్తి జోన్) లోని 93 వ వార్డులో పలు ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల వెచ్చించి సుమారు. రూ. 232.66 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్నా లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వానికే సాధ్యమని పేర్కొన్నారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా ఉత్తరాంధ్రతో పాటు ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే జీవీఎంసీ నిధులతో పెందుర్తి జోన్ లోని 93 వార్డు లోని సాయి మాధవ్ నగర్ లో వినాయకుని ఆలయం ఎదురుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు అంచనా విలువ. రూ.20. లక్షలు, సాయి మాధవ్ నగర్లో సిసి రోడ్లు నిర్మాణంకు అంచనా విలువ.19.63 లక్షలు, కృష్ణానగర్ లో హోమియోపతి ఆసుపత్రి వద్ద సుమారు రూ. 31.50 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం, బాలాజీ గార్డెన్స్ లో సుమారు రూ . 19.87 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవం, ప్రహ్లాదపురంలో సిసి రోడ్ నిర్మాణానికి సుమారు రూ.18.50 లక్షలు, ప్రహ్లాదపురంలో శివాలయం వెనుక సుమారు రూ. 35.20 లక్షల వ్యయంతో నిర్మించిన 6 సీసీ రోడ్లు కు ప్రారంభోత్సవాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సుమారు రూ.19.98 లక్షలు, వెంకటాద్రి నగర్ లో సుమారు రూ. 34 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, పోస్టల్ కాలనీలో సుమారు రూ . 18.43 లక్షల నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం, శ్రీనివాస్ నగర్ లో సుమారు రూ. 15.50 లక్షల వేయంతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించామని మేయర్ తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ పెందుర్తి నియోజవర్గం ప్రాంతంలో అభివృద్దే నా ప్రధమ కర్తవ్యం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని, పెందుర్తి నియోజకవర్గం లోని ఉన్న వార్డులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. అందులో భాగంగా సుమారు రూ. 2.33 కోట్లతో పెందుర్తి జోన్ లోని 93 వ వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు ప్రారంభోత్సవాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హెచ్. శంకర్ రావు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజిటియుపిఎస్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్



**పలమనేరు నవంబర్ 3 సీకే న్యూస్**
చిత్తూరు జిల్లా గాండ్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ వెల్లడి
తిరుపతి/ చిత్తూరు
సినీ నిర్మాత, ప్రజల మనిషి, చిత్తూరు జిల్లా పుంగనూరు మాజీ శాసన సభ్యులు బగ్గిడి గోపాల్ అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్ ) రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఆదివారం చిత్తూరు నగరంలో జిల్లా ఏజిటియుపిఎస్ఎస్ అధ్యక్షులు ఎ.ఆర్.కుమార్ అధ్యక్షతన జరిగిన గాండ్ల కులస్తుల "కార్తీక మాసపు ఆత్మీయ అభినందన, సత్కార మహోత్సవం"లో బగ్గిడి గోపాల్ ను ఎన్నుకున్నామన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర
సంఘానికి రాజకీయ, పౌర సంబంధాలకు సంబంధించి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించామన్నారు. సాధారణ వ్యక్తి స్థాయి నుంచి ఎంతగానో కష్టపడి, ప్రజల సేవలో ఒదిగి, జనం మనసెరిగిన వ్యక్తిగా ఎదిగి, ప్రజాభిమానాన్ని సంపాదించిన మంచి నాయకుడు,మాజీ శాసనసభ్యులు,విద్యావేత్త, సినీ నిర్మాత, నటుడు, ప్రజల మనిషి అయిన వారే కాకుండా ముఖ్యంగా ఆయన గాండ్ల తెలికుల సమాజానికి గర్వకారమని పేర్కొన్నారు.
ఆయన విద్య, కళలు, రాజకీయాలు, సామాజిక సేవ వంటి అనేక రంగాలలో బగ్గిడి గోపాల్ తనదైన ముద్ర వేశారని, విద్యారంగంలో విద్యార్థులకు ప్రోత్సాహం, కళారంగంలో సాంప్రదాయ, సంస్కృతి ఆచారాల అభివృద్ధికి కృషి, రాజకీయ రంగంలో ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర సేవ,
సామాజిక రంగంలో అందరిని సమానంగా చూడటం, ఇవన్నీ ఆయన జీవన విధానంలో భాగమై ఉన్నాయని వాకాటి హరికృష్ణ కొనియాడారు. అలాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన ఆయన నాయకత్వం సంఘానికి బలం, మార్గదర్శకమని, ఆయన ప్రేరణతో సంఘం మరింత పురోగతిని సాధిస్తూ, గాండ్ల తెలికుల సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని వాకాటి హరికృష్ణ, రాష్ట్ర మరియు జిల్లా సంఘం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.
కాగా, బగ్గిడి గోపాల్ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ,
"మన గాండ్ల తెలికుల కులం అనాది కాలం నుండి నమ్మకం, నిబద్ధత, శ్రద్ధ, మంచి సంస్కారాలకు ప్రసిద్ధి చెందింది. గతంలో మన కులం తరపున అనేక మంది ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, రాజకీయ, అధికార హోదాలలో సేవలందించారు. అలాంటి వైభవం మళ్లీ పునరావృతం కావాలంటే నేటి యువత ముందుకు వచ్చి సమాజంలో మన కులానికి ప్రతిష్ట తెచ్చే విధంగా నిలబడాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ, గాండ్ల తెలికుల ఐక్యతను చాటుతూ, వెనుకబడిన కుల ప్రజలకు చైతన్యం కలిగిస్తున్న ఏ జి టి యు పి ఎస్ ఎస్ సంఘం గాండ్ల తెలికుల కులానికి గర్వకారణంగా నిలుస్తోందని ప్రశంసించారు. అలాంటి సంఘానికి రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని, కుల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇచ్చిన ఈ గౌరవాన్ని మరింత సేవలతో నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గిరిశ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి ఆర్కాట్ హేమాద్రి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. పురుషోత్తమ కుమార్ (కే.పి.కుమార్), చిత్తూరు జిల్లా మీడియా ఇంచార్జీలు ఎన్.లక్ష్మీపతి(చిత్తూరు) ఎస్.లక్ష్మీపతి(కుప్పం)లు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రత్యేక%శీ%గా ఉమ్మడి చిత్తూరు జిల్లా గాండ్ల సమాజ ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

## గోదావరిలోయ ప్రతిఘటన పోరాటమే అజేయం

- ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి
- పీఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ సిపిరెడ్డి 41 వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
నగ్జల్ బరి, శ్రీకాకుళ పోరాటాల వెల్లువలో నేటి భారత విప్లవోద్యమానికి గోదావరిలోయ రైతాంగ ప్రతిఘటన పోరాటం మాత్రమే దిక్సూచికగా నిలిచిందని, నేడు అది ఇతర విప్లవ సంస్థల సిద్దాంతాలకు, ఆచరణకు ప్రత్యన్మాయ పంథాగా ముందుకు వచ్చిందని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి కొనియాడారు. ప్రతిఘటన పోరాట సిద్ధాంత నిర్మాత, ఆచరణవాది కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి లైన్ మాత్రమే నిలకడగా రాణించి, నేటి పరిస్థితులకు తగ్గట్టుగా ఎన్నో అనుభవాలను, గుణపాఠాలను భారత విప్లవకారులకు అందించిన పంథా మరొకటి లేదని పేర్కొన్నారు. 2025, నవంబర్-3, సోమవారం రోజున, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల మోహన్ రావు కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ-విముక్తి) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ మెరుగు పుణ్యవతి అధ్యక్షతన నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణంలో, నవంబర్-9 న జరిగే కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41 వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ షావలి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 30 వరకు సమసమాజ నిర్మాణంలో బాగంగా గ్రామగ్రామాన భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి పోరులో వందలాది మంది తమ ప్రాణాలు అర్పించిన అమరుల సంస్మరణ సభలు, సమావేశాలు మరియు సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి, కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో జరిగే సిపిరెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈపై కార్యక్రమంలో షేక్ షావలి, పుణ్యవతి తోపాటు పీఓడబ్ల్యూ(విముక్తి) రాష్ట్ర కన్వీనర్ పి.సునీత తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## జగన్ కు చేతకావట్లేదు.. పవన్ ప్రతిపక్ష నేత కావాలి ఉండవల్లి

**విజయవాడ, సి కే న్యూస్ నవంబర్ 03:** జగన్ తీరు పై ఆయన శ్రేయోభిలాషి ఉండవల్లి అరుణ్ కుమార్ విసిగిపోయారు. ఎంత మంచి చెప్పినా వినిపించుకోవడం లేదని, ఆయనకు బాగుపడే లక్షణాలు లేవని, ఆయన మంచి కోరుకునే పెద్దమనిషిలా బాధపడిపోతున్నారు. అందుకే ఆయన ప్రెస్ మీట్ పెట్టి పవన్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే ఏపీకి మంచి జరుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని జగన్ అసెంబ్లీకి పోకపోవడం ఏమిటని ఉండవల్లి ఆశ్చర్యపోయారు. (ఆయన ఇప్పుడే కాదు, ఏడాదిన్నర నుంచి పోవడంలేదని ఉండవల్లికి తెలియదేమో కానీ) పదకొండు మంది ఎమ్మెల్యేలను తీసుకుని వచ్చే సమావేశాల్లో అయినా అసంబ్లీకి వెళ్లాలని సలహా ఇచ్చారు. ఆయన పోతాడని నమ్మకం లేకపోవడంతో పవన్ కల్యాణ్ ప్రతిపక్ష పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అలా ప్రతిపక్ష పాత్ర పోషిస్తేనే ఏపీకి మంచి రోజులు వస్తాయన్నారు. కూటమిని విడదీస్తేనే తప్ప తనకు రాజకీయ భవిష్యత్ లేదనుకుంటున్న జగన్ రెడ్డి రాజకీయానికి ఉండవల్లి ఇలా సహకారం అందిస్తున్నారని అందరూ అనుకుంటారని, తన లాయర్ తెలివితేటలు చూపించి, కూటమి విడిపోవాలన్నది తన లక్ష్యం కాదని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి మంచి జరగడం అంటే ఏమిటో ఆయన చెప్పడం లేదు. జగన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని అత్యంత ఘోరంగా నాశనం చేస్తే, పునాదులు పెకిలిస్తే ఒక్క నాడు కూడా ఇది తప్పు అని చెప్పలేదు. మార్గదర్శి కోసం జగన్ రెడ్డి తో సుప్రీం కోర్టులో ప్రభుత్వం తరపున అప్పీల్ చేయించిన ఆయన, విభజన చట్టం పై మాత్రం కౌంటర్ దాఖలు చేయించలేదు. కానీ ఇప్పుడు మాత్రం ప్రభుత్వం కౌంటర్ చేయాలని అంటున్నారు. ఉండవల్లి లాయరే కానీ, అసలు పనికి మాలిన, పనికి రాని విషయాల పై ప్రభుత్వం పోరాటం చేయాలని అనుకోవడమే విచిత్రంగా ఉంది. దాన్నుంచి ఆయన రాజకీయం కోరుకుంటున్నారు.



# డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేసే కొబ్బరినూనె.. ఎందుకంటే..?

డయాబెటిస్ అనేది ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. దీని బారిన పడుతున్న వారి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా యుక్త వయస్సులో ఉన్నవారు అధిక శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అస్తవ్యస్తమైన జీవన శైలి ఈ వ్యాధి వచ్చేందుకు ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ఆహారం విషయంలో చాలా మంది తగు జాగ్రత్తలు పాటించడం లేదని, దీని వల్లే టైప్ 2 డయాబెటిస్ వస్తుందని అంటున్నారు. డయాబెటిస్ వచ్చిన వారు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. లేదంటే వ్యాధి మరింత ముదిరే ప్రమాదం ఉంటుంది. ఆహారంలో పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకోవడం పూర్తిగా తగ్గించాలి. లేదా మానేస్తే మంచిది. ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

**రోజూ ఇలా తీసుకోవాలి..**

డయాబెటిస్ ఉన్నవారు పిండి పదార్థాలు, చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకుపోతాయి. దీంతో ఇన్సులిన్ నిరోధకత మరింత పెరుగుతుంది. దీని వల్ల షుగర్ మరింత ఎక్కువవుతుంది. కనుక ఆయా ఆహారాలను తీసుకోవడం పూర్తిగా తగ్గించాల్సి ఉంటుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తినాలి. దీని వల్ల షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కొబ్బరినూనె డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. కొబ్బరినూనెను రోజూ వంట నూనెగా ఉపయోగించవచ్చు. లేదా రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**ఇన్సులిన్ నిరోధకతకు..**

డయాబెటిస్ ఉన్నవారు రోజూ కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచవచ్చు. దీంతో ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి సహజంగానే అజీర్తి సమస్య ఉంటుంది. ఆహారం జీర్ణమవడం ఆలస్యం అవుతుంది. కానీ కొబ్బరినూనెను తీసుకుంటే ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే షుగర్ ఉంటే మలబద్దకం కూడా ఇబ్బంది పెడుతుంది. కానీ కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల మలబద్దకం అన్న మాటే ఉండదు. రోజూ ఉదయం సుఖంగా విరేచనం అవుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఆహారంలోని పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది.

**ఇన్‌ఫెక్షన్లకు చెక్..**

కొబ్బరినూనెను సేవించడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. కొబ్బరినూనె యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కనుక వారు కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్‌ఫెక్షన్‌లకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా చర్మంపై, జననావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. కొబ్బరినూనెను తీసుకోవడం వల్ల చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. చర్మం పొడిబారకుండా చూస్తుంది. చర్మం కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. అలాగే శిరోజాలు దృఢంగా ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు రాలడం తగ్గిపోతుంది. డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరినూనెను తీసుకుంటే ఇలా అనేక రకాలుగా లాభాలను పొందవచ్చు.

# ఆస్తమా ఉందా.. అయితే ఈ చిట్కాలను పాటించండి.. ఉపశమనం లభిస్తుంది..!



చలికాలంలో లేదా ఇతర సమయాల్లో వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యల బారిన పడుతుంటారు. అయితే ఇవి సహజంగా వచ్చేవే. కానీ ఆస్తమా ఉన్న వారికి మాత్రం సీజన్లు మారినప్పుడు లేదా చల్లని వాతావరణం ఉన్నప్పుడు తీవ్రంగా ఇబ్బంది కలుగుతుంది. ఆస్తమాతో అల్లాడిపోతారు. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. అలాగే ఆహారం విషయంలోనూ అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. అయితే ఆస్తమా ఉన్నవారు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల సమస్య నుంచి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. ఊపిరి సరిగ్గా పీల్చుకోగలుగుతారు.

**పసుపు..**

ఆస్తమా ఉన్నవారికి పసుపు ఎంతో మేలు చేస్తుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆస్తమా నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అందుకుగాను రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపును కలుపుకుని తాగాలి. ఇలా రోజూ చేయాలి. దీని వల్ల ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే ఆహారం విషయానికి వస్తే ఫ్లేవనాయిడ్స్, విటమిన్లు సి, డి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కూడా ఆస్తమా ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ ఆహారాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తీసుకుంటే శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల శ్వాస నాళాలు క్లియర్‌గా మారి ఊపిరి సరిగ్గా తీసుకోగలుగుతారు. ఇందుకు గాను నారింజ, నిమ్మ, కివీ, ఆలుగడ్డలు, పాలు, చేపలు, గుడ్లు, లివర్, జున్ను, తృణ ధాన్యాలు, సిట్రస్ పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది.

**అల్లం..**

ఆస్తమా ఉన్నవారు టీ, కాఫీలను తరచూ తాగుతుండాలి. చక్కెర లేకుండా బ్లాక్ టీ లేదా బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. వీటిల్లో అధికంగా ఉండే కెఫీన్ ఆస్తమా లక్షణాల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే శ్వాసనాళాలపై పడే ఒత్తిడి తగ్గిపోతుంది. దీంతో శ్వాస నాళాల వాపులు తగ్గిపోతాయి. అయితే కెఫీన్‌ను మరీ అధికంగా తీసుకోకూడదు. రోజుకు 3 లేదా కప్పుల టీ లేదా కాఫీ తాగాలి. అంతకు మించి తాగకూడదు. ఇక ఆస్తమాను తగ్గించుకునేందుకు అల్లం కూడా బాగానే పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. శ్వాస నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీని వల్ల శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం రసాన్ని రోజూ రెండు పూటలా పూటకు ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**యూకలిప్టస్ ఆయిల్..**

యూకలిప్టస్ ఆయిల్‌ను వాడుతున్నా కూడా ఆస్తమా లక్షణాలను తగ్గించుకోవచ్చు. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో సహాయం చేస్తుంది. శ్వాసనాళాల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. కఫం కరిగిపోతుంది. ఒక ఖర్చీఫ్ మీద కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి దాన్ని నిద్రించేటప్పుడు ముక్కుకు దగ్గరగా పెట్టుకోవాలి. లేదా మరుగుతున్న నీటిలో కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను వేసి అనంతరం వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా చేస్తున్నా కూడా ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. ఈ విధంగా పలు ఆహారాలను తీసుకుంటూ ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఆస్తమా లక్షణాలను చాలా వరకు తగ్గించుకుని ఉపశమనం పొందవచ్చు.

# లావు ఉన్న వారికి నిమ్మ తొక్కలు ఓ వరం.. ఎలా అంటే?

మనమందరం నిమ్మకాయలను వివిధ సందర్భాల్లో ఆహారంలో వినియోగిస్తుంటాము. అయితే ఎక్కువ మంది నిమ్మ రసాన్ని వాడుకుని.. దాని తొక్కలను పడేస్తుంటారు. అలా తొక్కే కదా అని పడేస్తే.. మనం చాలా నష్టపోయినట్లే అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అధిక బరువు ఉన్న వాళ్లకు ఈ నిమ్మ తొక్కలు వరం లాంటివి. వాటిని సరిగ్గా వినియోగించుకుంటే.. బాడీ ఫ్యాట్ తగ్గి.. నాజూగ్గా మారవచ్చు. మరి.. నిమ్మ తొక్కలను ఎలా ఉపయోగిస్తే.. అధిక బరువు తగ్గొచ్చు ఇప్పుడు తెలుసుకుందాం..



నిమ్మ జ్యూస్ లో కంటే తొక్కలోనే ఎక్కువ పోషకాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. ఈ తొక్కలు ఒక న్యూట్రియెంట్ పవర్ హౌస్ లాంటవి అని నిపుణులు చెబుతున్నారు. ఈ తొక్కలో విటమిన్-సి, డీ-లిమొనెన్, ఫెక్టిన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ సీ శరీరంలోని రోగ నిరోధక శక్తిని బూస్ట్ చేస్తుంది. అలానే మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి కణాల డ్యామేజ్‌ను విటమిన్-సి ఆపుతుంది. అలానే దీనిలోని ఫైబర్, ఫెక్టిన్ అనేవి జీర్ణ వ్యవస్థకు హెల్ప్ చేస్తాయి. వీటి వల్ల త్వరగా ఆకలి వేయదు. ఫ్లేవనాయిడ్స్, డీ-లిమొనెన్ లు మెటబాలిజంను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బోన్ హెల్త్‌కు కాల్షియం, మెగ్నీషియం బలం ఇస్తాయి.

నిమ్మ తొక్కలో ఉండే డీ-లిమొనెన్ శరీరంలోని కాంపౌండ్ కొవ్వును కరిగించడానికి మెటబాలిజంను మెరుగుపరుస్తుంది. ఈ తొక్కను మన డైలీ లైఫ్ లో చేర్చుకోవడం చాలా ఈజీ. నిమ్మ తొక్కలను బాగా కడిగిన తర్వాత ఎండలో ఉంచి డ్రై చేయాలి. బాగా ఎండిన తర్వాత మిక్సీలో వేసి .. పౌడర్ లా చేయాలి. ఆ పౌడర్ ను రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగాలి. అలా రోజూ చేయడం వల్ల.. మనకు తెలియకుండానే బాడీ వెయిట్ తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు వేలకు వేలు ఖర్చు చేయకుండా నిమ్మ తొక్కలతోనే మార్పు తెచ్చుకోవచ్చు. వాతావరణం మారినప్పుడు వచ్చే వచ్చే జలుబు, దగ్గు లాంటి వాటి నుంచి శరీరం త్వరగా కోలుకునేందుకు నిమ్మ తొక్కలు ఉపయోగపడతాయట.

# పీనట్ బటర్ ఆరోగ్యకరమైందేనా..?

## దీన్ని రోజుకు ఎంత తినాలి..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

మార్కెట్‌లో మనకు అనేక రకాల ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. చాలా రకాల ఆహారాలు మనకు ప్రకృతి సహజసిద్ధంగా అందిస్తుంది. కొన్ని రకాల ఆహారాలను మనం తయారు చేసుకుని తింటాం. వాటిల్లో ఆరోగ్యకరమైనవి, అనారోగ్యకరమైనవి కూడా ఉంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారాల విషయానికి వస్తే వాటిల్లో పీనట్ బటర్ కూడా ఒకటి. పల్లీల నుంచి దీన్ని తయారు చేస్తారు. సాధారణంగా చాలా మంది దీన్ని అనారోగ్యకరమైన ఆహారం అని భావిస్తారు. ఎందుకంటే ఇందులో కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తినకూడదని, ప్రమాదమని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే పీనట్ బటర్ వాస్తవానికి ఆరోగ్యకరమైనదే. కానీ ఇందులో చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు, ఉప్పు వంటి ఆహారాలను కలపకుండా తయారు చేసింది అయి ఉండాలి. అలాంటి పీనట్ బటర్‌నే మనం తినాల్సి ఉంటుంది. మార్కెట్‌లో చాలా రకాల పీనట్ బటర్ బ్రాండ్లు మనకు లభిస్తున్నాయి. కనుక వాటిని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

**ప్రోటీన్లు అధికం..**

ఎలాంటి కృత్రిమ పదార్థాలు, చక్కెర, ఉప్పు లాంటి పదార్థాలను కలపకుండా తయారు చేసిన పీనట్ బటర్ అయితేనే మనం ఉపయోగించాలి. అలాంటి పీనట్ బటర్‌ను తింటేనే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. పీనట్ బటర్ మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మాంసాహారం తినని వారికి కావల్సిన ప్రోటీన్లను పీనట్ బటర్ అందిస్తుంది. ఇందులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాల కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీని వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. పీనట్ బటర్‌ను తింటే ఆరోగ్యకరమైన కొవ్వులను పొందవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మంచి కొవ్వుల జాబితాకు చెందుతాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.



**కండరాల ఆరోగ్యానికి..**

పీనట్ బటర్‌లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. విటమిన్ ఇ వల్ల చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పీనట్ బటర్‌ను తింటే అధిక మొత్తంలో మెగ్నీషియం లభిస్తుంది. ఇది కండరాలను దృఢంగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. పీనట్ బటర్‌లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి3 అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం సులభంగా శక్తిగా మారేందుకు దోహదం చేస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి.

**హైబీపీ ఉన్నవారికి..**

పీనట్ బటర్‌లో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను తగ్గించి బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పీనట్ బటర్‌ను తింటే జింక్ కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ విధంగా పీనట్ బటర్ మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే మార్కెట్‌లో ఏ పీనట్ బటర్ పడితే దాన్ని కొనకూడదు. కృత్రిమ పదార్థాలు లేని పీనట్ బటర్‌ను కొని వాడితే మేలు జరుగుతుంది. ఇక దీన్ని రోజుకు 2 టేబుల్ స్పూన్లకు మించి తినకూడదు. అలర్జీలు ఉన్నవారు పీనట్ బటర్‌ను తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న రుక్మిణీ వసంత్!





అదృష్టం అనేది ఎప్పుడు ఎవరి తలుపు ఎలా తడుతుందో చెప్పడం అసాధ్యం. అందుకే ఆ అదృష్టం పట్టినప్పుడే సద్వినియోగం చేసుకోవాలని పెద్దలు కూడా చెబుతూ ఉంటారు. ఈ క్రమంలోనే తన అద్భుతమైన నటనతో ఏకంగా వరుసగా పాన్ ఇండియా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది రుక్మిణీ వసంత్. 2024లో 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఇటీవల రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార' సీక్వెల్ 'కాంతార చాప్టర్ 1' లో హీరోయిన్ గా అవకాశం అందుకొని భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది.ముఖ్యంగా తన అందంతోనే కాదు నటనతో అందరినీ అబ్బురపరిచిన ఈమె.. కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి కంటే కూడా అద్భుతంగా నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమా ఇచ్చిన క్రేజ్ తో ఈమె లెవెల్ భారీగా పెరిగిపోయింది అనడంలో సందేహం లేదు. ఇందులో సాంప్రదాయంగా మహారాణి కనకావతీ పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయింది. అయితే అలాంటి ఈమె తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయిందని చెప్పవచ్చు. అందులో భాగంగానే ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేయగా అందులో అందరి దృష్టిని ఆకర్షించింది అని చెప్పవచ్చు.
అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా పూజా కన్నన్ డిజైన్ చేసిన పర్పుల్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో మరొకసారి మెస్మరైజ్ చేసింది. దీనికి కాంబినేషన్లో కలంకారీ తో డిజైన్ చేసిన పైటతో తన మేకోవర్ను ఫుల్ ఫిల్ చేసింది. పగడాలు పొదిగిన సింపుల్ జువెలరీ తో తన అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. మొత్తానికైతే పర్పుల్ కలర్ లెహంగాలో చాలా సాంప్రదాయంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.రుక్మిణి వసంత్ సినిమాల విషయానికి వస్తే.. రక్షిత్ శెట్టి హీరోగా హేమంత్ ఎం రావు దర్శకత్వంలో వచ్చిన 'సప్త సాగరాలు దాటి' అనే చిత్రంతో లైమ్ లైట్ లోకి వచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఇకపోతే తమిళంలో ఎస్ అనే చిత్రంలో నటించిన ఈమె.. ఆ తర్వాత ఏ. ఆర్.మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా చేస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.
1994 డిసెంబర్ 10న కర్ణాటకలోని బెంగళూరులో కన్నడ మాట్లాడే కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్. భారతదేశ అత్యున్నత శాంతి కాల సైనిక అలంకరణ అయిన అశోక చక్ర కర్ణాటక రాష్ట్రం నుండి పొందిన మొదటి వ్యక్తిగా పేరు దక్కించుకున్నారు.



## జాన్వీ హీరోయిన్ అయితే హీరో ఎవరు?



మంజులు ఘట్టమనేని, సూపర్ స్టార్ మహేష్ మేనకోడలు జాన్వీ హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. జాన్వీ ఫోటోలు కూడా లీక్ చేయడంతో నెట్టింట వైరల్ గా మారాయి. జాన్వీ పక్కా హీరోయిన్ మెటీరియల్. సరైన సినిమాలు పడితే? స్టార్ హీరోయిన్ లీగ్ లో చేరడానికి పెద్దగా సమయం పట్టదు. ఎలాగూ ఇండస్ట్రీ బిడ్డ కాబట్టి? లాంచింగ్ పరంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందం, అభినయం గల నాయిక కావడంతో? దర్శక, నిర్మాతలు సినిమాలు నిర్మించడానికి ముందుకొస్తారు. ఇప్పటికే నటన, డాన్సింగ్ కి సంబంధించిన ట్రైనింగ్ తీసుకొంది. కొన్ని కథలు కూడా రెడీ అయ్యాయి. డెబ్యూ సినిమాపై సంతకాలు కూడా పెట్టేసింది. త్వరలోనే అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. అయితే జాన్వీకి జోడీ ఎవరు? అన్నది ఇప్పుడు ఆసక్తికరం. ఘట్టమనేని కుటుంబం నుంచి ఓ నటి వస్తుందంటే అంచనాలు సహజం. ఈ నేపథ్యంలో ఆమెకు జోడీగా ఏ హీరో నటిస్తాడు? అన్నది దానిపై ఆసక్తి నెలకొంది. ఆ హీరో కూడా పేరున్న నటుడై ఉండాలి. లేదా? ఇండస్ట్రీ బ్యాక్ గ్రౌండ్ ఉన్న నటుడైనా అయి ఉండాలి. ఆ హీరో ఎవరు? అన్నది ఇప్పటికే ఫిక్సైంది. కానీ రివీల్ చేయలేదు. అలాగే దర్శక, నిర్మాతలు ఎవరు? అన్నది కూడా వెల్లడించలేదు. ప్రత్యేకించి హీరో విషయంలో ఘట్టమనేని కుటుంబం చాలా విషయాలు పరిగణలోకి తీసుకుంటుంది. ఎందుకంటే గతంలో మంజుల హీరోయిన్ అవుతున్నారంటే? సూపర్ స్టార్ అభిమానుల నుంచి అసంతృప్తి గళం వినిపించింది. తమ అభిమాన హీరో కుమార్తెను హీరోయిన్ గా చూడలేమని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పేశారు. దీంతో కృష్ణ వెనకడుగు వేసారు. ఆ తర్వాత మంజుల హీరోయిన్ ఛాన్సులు వదులుకుని కీలక పాత్రల వైపు అడుగులు వేసి కొన్ని సినిమాలు చేసి రిటైర్మెంట్ తీసుకున్నారు. నిర్మాతగానూ కొంత కాలం కొనసాగారు.ఈ పరిస్థితులన్నింటిని మంజుల దృష్టిలో పెట్టుకునే ఉంటారు. కుమార్తె విషయంలో అభిమానుల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకునే తుది నిర్ణయాలు తీసుకుని ఉంటారు. అయితే అప్పటికీ ఇప్పటికీ అభిమానుల్లో చాలా మార్పులొచ్చాయి. వాస్తవాన్ని గ్రహించగల్గుతున్నారు.